మహిళలే లక్ష్యంగా స్నాచింగ్

నిందితుడి అరెస్ట్.. రూ.3.5 లక్షల సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో: మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.3.5 లక్షల విలువ చేసే 30 గ్రాముల బంగారు మంగళ సూత్రం, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైమ్ డీసీపీ కె.నర్సింహ కేసు వివరాలను వెల్లడించారు. నగరంలోని లింగంపల్లి ప్రాంతానికి చెందిన సాగర్(24) ప్రైవేటు స్కూల్ వ్యాన్ డ్రైవర్. చెడు వ్యసనాలకు అలవాటు పడిన సాగర్.. డబ్బు కోసం చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. గత నెల 17వ తేదీన నార్సింగి ఠాణా పరిధిలో స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. పుప్పాలగూడకు చెందిన గంగాభవానీ నడుచుకుంటూ పిల్లలను స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళ్తున్నది. దీంతో ద్విచక్ర వాహనంపై వెనుక నుంచి వచ్చిన సాగర్.. ఆమె మెడలో నుంచి పుస్తెల తాడు తెంచుకొని పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజేంద్రనగర్ సీసీఎస్, నార్సింగి పోలీసులు కలిసి బుధవారం ఉదయం అల్కాపూర్ కాలనీలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పద స్థితిలో ద్విచక్ర వాహనంపై వచ్చిన సాగర్‌ను ఆపి ప్రశ్నించారు. దీంతో భయపడిన నిందితుడు చేసిన నేరాన్ని అంగీకరించాడు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి రూ.3.5లక్షల విలువజేసే 30 గ్రాముల బంగారు మంగళ సూత్రం, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో క్రైమ్ ఏసీపీ కె.శశాంక్‌రెడ్డి, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్ కుమార్, నార్సింగి డీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలుడి మృతి

రెయిన్ బో ఆస్పత్రి ఎదుట కుటుంబసభ్యుల ధర్నా

ఖైరతాబాద్, సెప్టెంబర్ 11: బంజారాహిల్స్ రోడ్ నం-2లోని రెయిన్‌బో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ బాలుడు మృతి చెందాడు. అతడి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబసభ్యులు బుధవారం ఆస్పత్రి ఎదుట ధర్నా చేశారు. మేడ్చల్ మండలం సైదోనిగడ్డ తండాకు చెందిన శ్రీకాంత్(12) కొంతకాలంగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు సూచించగా, బాలుడి మామ సురేశ్ కాలేయం ఇచ్చేందుకు ముందుకు వచ్చాడు. ఈ నేపథ్యంలో శస్త్ర చికిత్స నిర్వహించి కాలేయ మార్పిడి చేశారు. అయితే, చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. రూ.కోటి 25 లక్షలు చెల్లించినా బాలుడికి నిర్లక్ష్యంగా వైద్యం చేసి అతడి మృతికి కారకులయ్యారని కుటుంబసభ్యులు ఆరోపిస్తూ ధర్నా నిర్వహించారు. ఆస్పత్రి వర్గాలు వివరణ ఇస్తూ.. శ్రీకాంత్ శస్త్ర చికిత్స అనంతరం ఇన్‌ఫెక్షన్‌కు గురికావడంతో మృతి చెందాడని, ఆస్పత్రి వైద్యులు బాలుడిని కాపాడేందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. బాలుడి చికిత్స కోసం చెల్లించాల్సిన రూ.33 లక్షలు సైతం మాఫీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

గుండ్లపోచంపల్లి డీఆర్ఎస్ స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నేతలు, బాధిత విద్యార్థి తల్లిదండ్రులు

డీఆర్ఎస్ స్కూల్‌లో ర్యాగింగ్

పట్టించుకోని యాజమాన్యంపై పీఎస్‌లో ఫిర్యాదు

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ.. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11: పాఠశాల యాజమాన్యం ర్యాగింగ్‌పై దృష్టి సారించకపోవడంతో ఓ విద్యార్థి మానసిక వేధింపులకు గురయ్యాడు. దీంతో బాధిత విద్యార్థి తల్లిదండ్రులు పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిని నిరసిస్తూ ఏబీవీపీ విద్యార్థి సంఘం నేతలు, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు గుండ్లపోచంపల్లి డీఆర్ఎస్ స్కూల్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు, బాధిత విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో శోభాంగ్ సేవక్ 8వ తరగతి చదువుతున్నాడు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు శోభాంగ్‌ను మానసికంగా వేధింపులకు గురి చేయడంతో పాటు దాడి చేసి ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పి తప్పించుకున్నారని పేర్కొన్నారు. మరి కొంత మంది విద్యార్థులు కూడా ర్యాగింగ్‌కు గురైనట్టు వారు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ర్యాగింగ్‌తో పాటు విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగం కూడా జరుగుతున్నదని, అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిన ఈ పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారులు, పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌వర్ధన్‌ను వివరణ కోరగా, బాధిత విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని, ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బర్త్ డే పార్టీలో పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు

బర్త్ డే పార్టీ పేరుతో డ్రగ్స్ కలకలం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11: బర్త్ డే పేరు చెప్పి.. మద్యం మత్తులో మునిగిపోవడంతో పాటు గంజాయి సేవిస్తున్న యువత పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటన బుధవారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పుట్టిన రోజు వేడుకల పేరుతో కొంతమంది ఐటీ కారిడార్‌లో ఏర్పాటు చేసిన పార్టీలో గంజాయి, హుక్కా, మద్యం వాడుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేశారు. పార్టీలో పాల్గొన్న 18 మందిని అదుపులోకి తీసుకొని విచారించగా.. వారి వద్ద 40 గ్రాముల గంజాయి లభించింది. గంజాయి తోపాటు హుక్కా పాట్స్, మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీలో పాల్గొన్న 12 మంది యువకులు, ఆరుగురు యువతులకు డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ముగ్గురికి పాజిటివ్ రావడంతో ఆ ముగ్గురిని అరెస్ట్ చేశారు. మిగిలిన 15 మందిపై కేసు నమోదు చేశారు. ఐటీ కారిడార్ పరిధిలోని టీఎన్‌జీఓ కాలనీ ఫైజ్ -1లోని అలాయ్ భలాయ్ చౌరస్తాలో ఉన్న లక్ష్మి అనే మహిళ ఇంట్లో రెండేండ్లుగా రిలియన్స్ ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్న చరణ్, వినీల్, శివశంకర్ అద్దెకు ఉంటున్నారు. వీరికి రాధా అనే స్నేహితుడు ఉండగా.. అతడి ద్వారా రైల్వేలో పని చేసే ఆదిత్య అనే యువకుడు పరిచయమయ్యాడు. ఆదిత్య పుట్టినరోజు వేడుక మంగళవారం టీఎన్‌జీఓ కాలనీలో నివాసముంటున్న ఇంట్లో ఏర్పాటు చేశారు. ఈ పార్టీలో మొత్తం 12 మంది యువకులు, ఆరుగురు యువతులు పాల్గొన్నారు. కాగా, పార్టీలో గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్నట్లు సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. ఈ దాడిలో 40 గ్రాముల డ్రై గంజాయి, హుక్కా పాట్స్, మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బర్త్ డే పార్టీలో మొత్తం 18మందికి డ్రగ్స్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా.. అందులో ఆదిత్య, వీరనేని వరుణ్, సాయి ప్రవీణ్‌కు డ్రగ్స్ పాజిటివ్ రావడంతో వీరిని పోలీసులు అరెస్ట్ చేశారు. మిగిలిన 15 మందిపై న్యూసెన్స్ కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. వరుణ్ గంజాయిని ధూల్‌పేట నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిసింది. పార్టీలోకి మొత్తం 50 గ్రాముల గంజాయిని తీసుకురాగా, 10 గ్రాములు సేవించారు. మిగిలిన 40 గ్రాములను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో పలువురు జూనియర్ ఆర్టిస్టులు, ప్రైవేట్ ఉద్యోగులు ఉన్నారు.

గ్రేటర్‌లో గణనాథుల సందడి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో గణనాథుడి సందడి మార్మోగుతోంది. ఆనందోత్సాహాల మధ్య భక్తులు ఆట, పాటలతో మండపాల వద్ద హుషారుగా గడుపుతున్నారు. సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విఘ్నరకాల విఘ్నేశ్వరులు తీరొక్క ఆకారంలో అలరిస్తున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకుంటున్నారు. సర్వ విఘ్నాలను తొలిగించే ఆది దేవుడు గణపతికి పూజలు చేస్తున్నారు. ఆయా మండపాల వద్ద కాషాయపు జెండాలతో, విద్యుత్ అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి రోజు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉత్సవ కమిటీలు.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. హుస్సేన్‌సాగర్ తదితర నిమజ్జన వేదికల వద్ద గణనాథుల సందడి కనిపిస్తున్నది. భక్తులు తమ ఇంట్లో ప్రతిష్టించుకున్న గణనాథులను కుటుంబసభ్యులతో కలిసొచ్చి నిమజ్జనం చేస్తున్నారు. ఇంకోవైపు శోభాయాత్ర రోజున అవసరమయ్యే వాహనాలను రవాణా శాఖ ఏర్పాటు చేస్తున్నది. గ్రేటర్‌లో 2 వేల వాహనాలు సమకూర్చనున్నది. ఈ మేరకు ఆర్టీఏ అధికారులు సమావేశం నిర్వహించి తమ తమ పరిధిలో ఉత్సవ కమిటీల సూచనల మేరకు వాహనాలను సమకూర్చనున్నట్టు అధికారులు తెలిపారు.

లింఫోమాను సకాలంలో గుర్తిస్తే మెరుగైన ఫలితాలు

అమీర్‌పేట, సెప్టెంబర్ 11: అందుబాటులోకి వస్తున్న ఆధునిక చికిత్సా విధానాలతో లింఫోమా (డిఫ్యుజ్ లార్జ్ బి-సెల్ లింఫోమా.. డీఎల్‌బీసీఎల్)ను సకాలంలో గుర్తించడం ద్వారా గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించే వీలు ఉన్నదని యశోద ఆస్పత్రి బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంట్, హెమటాలజీ విభాగాధిపతి డాక్టర్ జగదీశ్ జైషెత్వార్ అన్నారు. భారతదేశంలో కనుగొంటున్న రక్త క్యాన్సర్‌లలో లింఫోమా అతి సాధారణంగా మారిపోయిందన్నారు. రెండు దశాబ్దాల నుంచి ఎఫ్‌డీఏ అనుమతితో అందుబాటులోకి వచ్చిన డీఎల్‌బీసీఎల్ చికిత్స కంటే మెరుగైన చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ లింఫోమా దినాన్ని పురస్కరించుకుని బుధవారం అమీర్‌పేటలోని హోటల్ గ్రీన్‌పార్క్‌లో 'కన్‌ఫ్రంటింగ్ ఛాలెంజెస్ అండ్ ఆఫరింగ్ హోప్ త్రూ బ్రేక్ త్రూ ఇన్నోవేషన్' పేరుతో నిర్వహించిన ఈ సదస్సులో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, బీఎంటీ ఫిజీషియన్ డాక్టర్ పవన్‌కుమార్‌తో కలిసి పాల్గొన్న డాక్టర్ జగదీశ్ జైషెత్వార్ లింఫోమాకు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరీరంలో ఏర్పడిన లింఫోమాతో సమర్థవంతంగా పోరాడటంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యాంటీ బాడీ డ్రగ్ అయిన పోలాటటుజుమాబ్ చక్కటి ఫలితాలను ఇస్తోందన్నారు. యేటా 25 వేల కొత్త డీసీబీసీఎల్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య చికిత్సలతో త్వరితగతిన డయాగ్నసిస్ ద్వారా లింఫోమాకు వైద్యం అందించగలిగితే.. గతంలో కంటే మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

TRAINING

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044. NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

BUSINESS OFFER

★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546. NT-332644

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + ఖాశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377. NT-336713

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

PLOT FOR SALE

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566. NT-336711

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512. NT-332648

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333110

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

CHANGE OF NAME

★I, KHUSHI A DESAI (New Name), KHUSHI DESAI (Old Name), D/o. Anand Desai, R/o. H.No. 4-5-947, Flat No. 202, Shyami Enclave, Badichowdi, Hyderabad, T.S. I have Changed My Name from KHUSHI DESAI to KHUSHI A DESAI. NT-92

★I, GOPAL SEN, S/o. Sri Dagal Chand Sen, R/o. H.No. 1-1-30/58-1, Shiva Sai Nagar, Jammigadda, Karpa, ECIL, Hyderabad-500 103, Telangana. My Son Name Changed from YESHWANT SEN to NITHEN SEN. NT-333059

★I, SUMERA BANU, D/o. Azam Ali Siddiquie, R/o. 8-3-228/574, Rahmath Nagar, Yousufguda, Hyderabad-500 045, Telangana, India, have Changed My Name from 'SUMERA BANU' to 'SUMERA BANU SIDDIQUI'. NT-333058

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
• సెక్యూరిటీ గార్డ్స్ (పురుషులు/స్త్రీలు)
• వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్
12, 13, 14, 15, 16వ తేదీలు, సెప్టెంబర్ 2024
అర్హత కార్డు జిరాక్స్ మ మీ వెంట తీసుకురాగలరు.
అడ్రస్: నార్సింగి, మణికొండ, ఆర్టీసీ x రోడ్
85001 99996, 99893 07271
RAKSHANA SECURITY FORCE (P) LTD.

CHANGE OF NAME

★I, PADMA V, D/o. Vuthipalli Radhaiah, After My Marriage with Tanneeru Hema Sundar, R/o. Door No. 1-124-1, K.Rajupalem Village, Ulavapadu Gram Panchayath, Ulavapadu Mandal, SPSR Nellore District, Pin No. 523 292. I have Changed My Name as TANNEERU PADMAVATHI. NT-331768

★I, BINDHYA VIJU SUNDARESH, W/o. Viju Sundaresh, R/o. E-606, Om Sree Heights, Hislop Road, Kowkoor, Alwal, Medchal-Malkajgiri-500 010, TG., have Changed My Name from BINDHYA VIJU SUNDARESH to BINDHYA SUNDARESH vide Affidavit Dt. 11-09-2024 duly signed by P.Raveendranath, Adv & Notary. NT-331750

★I, BOJJA RAJASHEKARAM, S/o. Narsaiah, R/o. Flat No. 101, Go Green Elegant Apartments, Mandhaipally Road, Thumkunta-500 078, have Changed My Name to BOJJA RAJASHEKAR for all future purposes. NT-334718

LOST

★I, PALAPARTI PAVANI SWETHA, D/o. Satyanarayana, R/o. H.No. Flat No. 1203, Block-Jade-A, SMR Vinay Iconia, Kondapur, Hyderabad-500 084. That I have Lost My Original Passport bearing with No. C0661215, during My traveling to attend My Office at Raidurga, Divya Sree Techo Park from Kondapur. If found, pls. Contact: 8522882565. NT-332649

★I, BANDAPALLY VIJAYA KUMARI, W/o. Late Bandapally Ananta Rama Chari, R/o. Plot No. 26, Dwarakamai Nagar, Hayath Nagar Mandal, RR Dist., Hyd-500 070. Lost My Sale Deed Document No. 9244/2004, Dt: 18-06-2004. If found, pls. Call: 8886827208. NT-333058

★I, ERUKALA SARASWATHI, W/o. Late Erukala Jayaramudu, R/o. H.No. 42/491-1, N.G.O. Colony, Chinna Chowk, Cuddapah, A.P. I have Lost My Registered Sale Deed Document No. 12651/2022, Dated 20-06-2022, while I was shifted My house one Month back. If anybody found, please Contact: 9494738972. NT-333124

★నేను, మల్లారి స్వాతి, W/o. మల్లారి మధుసూధన్‌రెడ్డి, R/o. H.No. 6-10, మల్లారెడ్డిగూడ గ్రామం, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా. 25-08-2024 సాయంత్రం వేళల్లో చేవెళ్ల నుండి మా ఇంటికి బైక్‌పై ప్రయాణిస్తున్నప్పుడు, నేను వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం, రొంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 206/A2/2, 206/RU/1/2లో ఎ. 2-00 గుంటలు కొనుగోలు చేసిన భూమి యొక్క లింక్ డాక్యుమెంట్ నెంబర్ 853 of 2010 మరియు ప్రొసీడింగ్ నెంబర్ B/11123/2007 గల ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. ఎవరికైనా కనిపిస్తే, దయచేసి సంప్రదించండి: 9949850659. NT-331769

★I, R.MADHUSUDHANA RAO Lost My Passport while shifting My Residence from Vajra Jasmine County to Vasavi GP Trends on 28th August with addresses fall under Financial District. Kindly let me know if anyone find this and Call on My Mobile Number is 9849006269 and My Passport Number is Z1063037. NT-4963

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (18% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-1-01, 1/1, 2 & 3, Krishnagar Colony, Red Hills, Hyderabad-04
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఆదిభట్ల, మైసిరెడ్డిపల్లి : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777806
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఏఐని అందుబాటులోకి తేవడమే లక్ష్యం

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

క్యూసీఎఫ్ఐ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

అమీర్‌పేట, సెప్టెంబర్ 11: కృత్రిమ మేధస్సును మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా(క్యూసీఎఫ్ఐ) 38వ సదస్సును బుధవారం అమీర్‌పేటలోని హోటల్ మారీగోల్డ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫోరమ్ జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణారావుతో కలిసి మంత్రి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే ఏ రంగంలోనైనా ఉన్నతమైన ఫలితాలు రాబట్టవచ్చన్నారు. ఈ దిశగా నాణ్యతా ప్రమాణాలను గురించి ఆయా పరిశ్రమలు, సంస్థలకు దిక్సూచిగా వ్యవహరిస్తున్న క్యూసీఎఫ్ఐని అభినందించారు.

యువ చెస్ ప్లేయర్‌కు సాట్స్ చైర్మన్ అభినందన

హైదరాబాద్, ఆట ప్రతినిధి: జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న రాష్ట్ర యువ చెస్ ప్లేయర్ సంహితను సాట్స్ చైర్మన్ శివాసేనారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. శ్రీలంక వేదికగా ఇటీవల జరిగిన కామన్వెల్త్ చెస్ టోర్నీలో సంహిత మూడు పతకాలతో మెరిసింది. ఈ సందర్భంగా బుధవారం ఎల్బీ స్టేడియంలో సంహితకు చైర్మన్ శివసేనారెడ్డి, సాట్స్ వీసీ, ఎండీ సోనీబాలాదేవి సన్మానం చేశారు. మహిళా గ్రాండ్‌మాస్టర్ కావాలన్న సంహిత ఆకాంక్షకు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా చైర్మన్ హామీ ఇచ్చారు.

గణేశ్ నిమజ్జనంపైనే పోలీస్ ఫోకస్

గుంతల రోడ్లతో ఆందోళనలో పోలీసులు

రోడ్ల మరమ్మతులు జరిగేనా? చేతులెత్తేస్తారా..!

ఎక్కడ పొరపాటు జరిగినా పోలీసులపైకే వస్తుందన్న భావన

సమన్వయంతో నిమజ్జనానికి కసరత్తు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): గణేశ్, మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడంపైనే సిటీ పోలీసులు ఫోకస్ పెట్టారు. రెండు రోజుల కిందట సీపీగా బాధ్యతలు తీసుకున్న సీవీ ఆనంద్ జోన్ల వారీగా ఆయా విభాగాలతో సమీక్షలు నిర్వహిస్తూ.. బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస